BHARATH SAMACHAR DIGITAL

27, మార్చి 2026, శుక్రవారం భారత్ సమాచార్

మెల్లూర్ అభివృద్ధికి సహకరించండి



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: వెల్దుర్తి మండలం మెల్లూర్ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ రంగారెడ్డి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆమెను కలిసిన సర్పంచ్, గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా గత రెండు మూడేళ్లుగా కొత్త పింఛన్లు మంజూరు కాకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పెన్షన్ల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనతో మెల్లూర్ గ్రామస్థుల్లో తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశ చిగురించింది.

© 2026 Bharath Samachar